# హస్తం గుర్తుపై ఓటు..
# పేదల ప్రజాపాలనకు చోటు



- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
- అవినీతితో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను నిండా ముంచింది
- రామసహాయం రఘురామ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు
- పాల్వంచ గుడ్ మార్నింగ్ హెూటల్ వద్ద గల లేబర్ అడ్డాలో ముమ్మర ప్రచారం



**కొత్తగూడెం, మే10(కెరటం ప్రతినిధి)**

హస్తం గుర్తుపై ఓటు వేస్తే.. పేదల ప్రజాపానకు చోటు దక్కుతుందని, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని, మత రాజకీయాలతో, కార్పొరేట్ విధానాలతో బిజెపి ప్రభుత్వం కాలం వెళ్లదీసిందని, ఆచరణ సాధ్యంకానీ పథకాలతో, అవినీతితో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను నిండా ముంచిందని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు విమర్శించారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ స్థానం నుంచి సిపిఐ, సీపీఐ(ఎ), టిజేఎస్, ఎంఎల్ పార్టీల మద్దత్తుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఉదయం పాల్వంచ గుడ్ మార్నింగ్ హెూటల్ వద్ద గల లేబర్ అడ్డాలో కూలీలతో ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు ఉద్యోగులకు ఈ రెండు ప్రభుత్వాలు చేసిందేమి లేదన్నారు. రామసహాయంను గెలిపించి చట్టసభకు పంపాలని ప్రజలను కోరారు. ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డిని ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ తరుపున మనందరం కలిసికట్టుగా నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంగా పని చెయ్యాలని కోరారు. గెలిచిన 3 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం అన్ని పథకాలు ప్రవేశపెట్టిందని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేరుస్తుందన్న దీమా ప్రజల్లో ఉందన్నారు. అన్ని సమస్యలు పూర్తి స్థాయిలో జిల్లా మంత్రుల సహకారంతో పూర్తి చేసి అభివృద్ధి చేసి చూపిస్తామని, తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో, తరువాత జరగనున్న సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ భేరి మోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బద్ది కిషోర్, బట్టు మురళి, కొమర్రాజు విజయ్, హుస్సేన్ నాయక్, ఓలపల్లి రాంబాబు, సాంబయ్య, ఇమ్మానుయేల్, లింగ్యా నాయక్, లక్ష్మణ్,భార్గవ్, అబ్దుల్లా, సూర్య, సోమయ్య, ప్రవీణ్ నాయక్, భీమా తదితరులు పాల్గొన్నారు.








## కాంగ్రెస్ అభ్యర్థిని భారీ
# మెజార్టీతో గెలిపించాలి

- బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య
- అశోక్ నగర్ కాలనీలో ముమ్మర ప్రచారం

**కొత్తగూడెం, మే10(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బి బ్లాక్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య కోరారు. లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్ నగర్ కాలనీలో మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విస్తృతంగా ఇంటింటికి తిరుగుతూ డోర్ టు డోర్ క్యాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ సభలో బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య మాట్లాడుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి రఘురాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మిడి మల్లికార్జున్ మైనార్టీ మహిళా నాయకురాలు జరిన మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.